ప్రజాశక్తి
శనివారం 28 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ పటమట, అవనిగడ్డల్లో నిరసన తెలుపుతున్న వైసిపి శ్రేణులు

విద్యుత్ భారాలపై వైసిపి నిరసనలు

నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, ప్రదర్శనలు

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైసిపి ఆధ్వర్యాన ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ శ్రేణులు విద్యుత్ భారాలపై ధర్నాలు నిర్వహించారు. పలుచోట్ల ప్రదర్శనలు చేపట్టారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన సిఎం చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని, వెంటనే ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని వైసిపి నేతలు డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

పింఛన్లపై నిలదీత

జడ్‌పి స్థాయీ సంఘాల్లో డిమాండ్ • పలు అంశాలపై చర్చ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ హారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : "గత ప్రభుత్వంలో ఇస్తున్న పింఛన్లన్నీ ఇప్పుడు కూడా ఇస్తున్నారా? పింఛన్లు వెరిఫికేషన్ చేస్తున్నారా? గత ప్రభుత్వ కాలంలో పింఛన్ల కోసం ఆన్లైన్లో ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు? కొత్త పింఛన్లు ఏమైనా మంజూరు చేశారా?" అంటూ పలువురు సభ్యులు తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అధ్యక్షతన శుక్రవారం స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. గ్రామీణాభివృద్ధి అంశంపై 2వ స్థాయి సంఘ సమావేశంలో పింఛన్లపై పలు ప్రశ్నలు సంధించారు. వీటిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు సమాధానం ఇస్తూ అందరికీ పింఛన్లు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం పింఛన్లు వెరిఫికేషన్ జరగడంలేదని, కొత్త పింఛన్లు కూడా ఇంకా మంజూరు కాలేదని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశం మేరకు కృష్ణాజిల్లాలో 2,36,934 మందికి ఈనెల 31నే పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి సభ్యులకు సమాచారం అందడం లేదని సభ్యులు తెలుపగా, ప్రభుత్వ కార్యక్రమాలకు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. ఎక్కడైనా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరిగితే రాతపూర్వకంగా తమకు తెలియజేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

448 పింఎఎవైజి గృహాలు పూర్తి

గృహ నిర్మాణంపై జరిగిన చర్చలో కృష్ణాజిల్లాలో పీఎంఎవై గ్రామీణ్ పథకం కింద జూన్ నుంచి ఇప్పటిదాకా జిల్లాలో మంజూరైన 8004 గృహాలకుగాను 448 గృహాలు పూర్తికాగా, 3021 గృహాలు పునాదులు, ఆపై స్థాయిలో ఉన్నాయని, 4536 గృహాలు ఇంకా ప్రారంభం కాలేదని అధికారులు తెలిపారు. గృహ నిర్మాణం మొదలుపెట్టని వారి నుండి స్థలాన్ని తిరిగి తీసేసుకుంటారని ప్రచారం జరుగుతోందని, గృహాల నిర్మాణానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా లబ్ధిదారునికి రూ.4 లక్షలు ఇవ్వడంలేదని సభ్యులు పేర్కొన్నారు. దీనిపై అధికారులు వివరణ ఇస్తూ పాత పథకానికి సంబంధించి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. కొత్త పథకానికి సంబంధించి నిబంధనలు రావాల్సి ఉందన్నారు. ఇచ్చిన స్థలాలను వెనక్కి తీసుకోవడంలేదన్నారు. జనవరి 3న నిర్మాణాలు

(మిగతా 2లో)



కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు ప్రారంభిస్తున్న దృశ్యం

కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు ప్రారంభం

లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ప్రైవేటుపరం చేయొద్దు

ధర్నాలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించొద్దని, ప్రభుత్వ ఆధీనంలోనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నగరంలోని లెనిన్ సెంటరు వద్ద ఆటో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె.దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వాల విధానాల ఫలితంగా ఆటో, మోటారు రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. సర్టిఫికెట్ల జారీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల కార్మికులపై మరింత భారం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం మోటారు వెహికల్ చట్టంలో సవరణలు చేసి ఆటో, మోటార్ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని విమర్శించారు. బిజెపి విధానాలను రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఆటో కొనుగోలుకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో రూ.4 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్‌కు వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని, జివో నెంబర్ 21ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం...నేడు ఆ వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. ఇప్పటికే వోలా, ఊబర్, రాపిడ్

(మిగతా 2లో)

వంతెనలకు మోక్షమెప్పుడు?

- కూలిన ఈదులమద్దాలి వంతెన
- ఏడేళ్లుగా కాగితాల్లోనే ప్రతిపాదనలు
- తాజాగా రూ.44.72 కోట్లతో

కూలిన వంతెన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కాలం తీరి శిథిలమైన వంతెనలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికే కొన్ని వంతెనలు కూలాయి. మరికొన్ని కూలే దశలో ఉన్నాయి. నిధులు ఇవ్వండి... నిర్మాణం చేపడతామని రహదారుల భవనాలశాఖ (ఆర్ అండ్ బి) జిల్లా అధికారులు ఏడేళ్లుగా ప్రభుత్వానికి పంపుతున్న నివేదికలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దీని పర్యవసానంగా పలు ప్రాంతాల్లో వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణాన్ని ప్రయివేటు పబ్లిక్ భాగస్వామ్య పద్ధతి (పిపిపి)లోనే నిర్మిస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయిస్తుందా? లేక వాటిని ప్రయివేటు వారే నిర్మించాలని చెబుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో శిధిల వంతెనలకు ఎప్పటికి మోక్షం కలుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

ఏడేళ్ల క్రితం ఉమ్మడి కృష్ణాజిల్లా ముదినేపల్లి మండలంలోని ఓ ప్రాంతంలో వంతెన కూలిపోయి ఓ లారీ కాల్వలో పడిపోయింది. అప్పటి నుంచి ఆర్ అండ్ బి అధికారులు వంతెనల స్థితిగతులుపై నివేదికలు పంపుతున్నా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావడంలేదు. ఈ పరిస్థితుల్లోనే తాజాగా పెదపారుపూడి మండలం ఈదులమద్దాలి వద్ద వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో తోట్లవల్లూరు నుంచి నందివాడ వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ట్రక్కు పెదపారుపూడి వద్ద చంద్రయ్య డ్రయిన్‌లో పడిపోయింది. ట్రాక్టర్ ఇంజను ముందుకు వెళ్లి ఆగడంతో డ్రైవర్‌కు ప్రాణాపాయం తప్పింది. ఈ ఒక్క వంతెన పరిస్థితి ఇలా ఉందనుకుంటే పప్పులో కాలేసినట్టే. మొవ్వ మండలం చినముత్తేవి, కాజ వద్ద రెండు వంతెనలు మూడేళ్ల క్రితమే కూలిపోయాయి. రెండు చోట్ల తాత్కాలికంగా ఇనుప గడ్డర్లతో వంతెనలు నిర్మించారు. ఇటువంటివి జిల్లాలో మరో ఐదు ఉన్నాయి. కంకిపాడు మండలం ఉప్పులూరు వద్ద రైవస్ కాల్వపైన, గొడవర్రు వద్ద ఏనుగులకోడుపై, పుల్లేరుపై ప్రొద్దుటూరు–బొడ్డపాడు అనుసంధాన వంతెనలు ఎప్పుడు కూలిపోతాయో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాయి. జిల్లా అధికారుల నివేదిక ప్రకారం ఆర్ అండ్ బి రోడ్లపై మేజర్, మైనర్ వంతెన్లు 38 వరకు అత్యవసరంగా నిర్మించాల్సి ఉంది. వీటికి రూ.33.30 కోట్లు, మరో 51 మైనర్ బ్రిడ్జిల మరమ్మతులకు రూ.9.32 కోట్లు, మేజర్ బ్రిడ్జిల మరమ్మతులకు రూ.2.10 కోట్లు నిధులు అవసరమని ప్రభుత్వానికి నివేదిక పంపారు. మొత్తం పరిశీలిస్తే జిల్లాలో వంతెనల నిర్మాణం, మరమ్మతులకు రూ.44.72 కోట్లను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

స్విమ్మింగ్ క్రీడాకారుడు రాఘవకు సిపి అభినందన

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 7, 8 తేదీల్లో జరిగిన స్టేట్ స్విమ్మింగ్ మీట్‌లో ఎన్.టి.ఆర్.జిల్లా తరుపున సౌత్ జోన్ సబ్ జూనియర్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని రెండు బంగారం, రెండు సిల్వర్, ఒక కాంస్యం మొత్తం ఐదు పతకాలను సాధించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కుమారుడు షణ్ముఖ రాఘవను జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అభినందించారు. శుక్రవారం తన కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్‌ను, ఆయన కుమారుడు స్విమ్మర్ షణ్ముఖ రాఘవను ఆయన అభినందించారు. రాఘవ బందర్ రోడ్డులోని సెవెంత్ డే హైస్కూల్‌లో 10 వ తరగతి చదువుతున్నాడు.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1.36 లక్షలు సాయం

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ మత్తే రామకోటేశ్వర రావు కుటుంబానికి రూ.1.36 లక్షలను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అందజేశారు. ఎన్‌టిఆర్ జిల్లా 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లు సేకరించిన ఈ మొత్తాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లు, మత్తే రామకోటేశ్వర రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జయసుధ పిటీషన్‌పై ముగిసిన వాదనలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని ఇన్వెస్టర్ గోదాములో బియ్యం మాయమైన కేసులో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్‌పై శుక్రవారం స్థానిక కోర్టులో వాదనలు ముగిశాయి. దీనిపై ఈనెల 30న తీర్పును వెలువరిస్తామని మచిలీపట్నంలోని తొమ్మిదవ అదనపు జిల్లా న్యాయమూర్తి తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంకె వెంకటేశ్వరరావు, జయసుధ తరుపున సీనియర్ న్యాయవాది వి. వరదరాజులు కోర్టులో తమ వాదనలు వినిపించారు.

వ్యక్తికి జైలు, జరిమానా

ప్రజాశక్తి – విజయవాడ : మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించి, కులం పేరుతో దూషించిన కేసులో నిందితునికి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష, జరిమానా విధించింది. టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో నిందితుడైన తాళ్లూరి సాయిపై నేరం రుజువుకావడంతో విజయవాడ ఎసిబి కోర్ట్ జడ్జి వి.హిమబిందు ఏడాది జైలు, రూ.12 వేల జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.

కళాకారుడు అగురునాథ్‌కు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : పాయకాపురం రాధానగర్లో శుక్రవారం సాయి హృదయ కళా నాట్య మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, కళాకారులు అగురునాథ్ గురుస్వామికి సత్కారం జరిగింది. 1992లో రంగస్థలంలోకి అడుగుపెట్టిన ఆయన కళాకారుల సంఘం బాధ్యతలు చూశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా సమయంలో స్నేహితులు, కుటుంబ సభ్యుల ద్వారా పలువురు కళాకారులు ఆదుకున్నారు. జిల్లాల విభజన అనంతరం ఎన్టీఆర్ జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇటీవల బుడమేరు ముంపునకు గురైన అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల్లోని కళాకారులు ఆదుకున్నారు. ఆయన పలు నాటికల్లో అర్జునుడు, అశ్వద్ధామ, సత్యహరిశ్చంద్రుడు పాత్రలను, చింతామణి నాటకంలోనూ పలు పాత్రలను పోషించారు. పలు అవార్డులను, బిరుదులను సొంతం చేసుకున్నారు.

డిస్నే డివైస్ ఫీ కమిటీ ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం డిస్నే డివైస్ ఫీ కమిటీ సభ్యులు, ఏజెన్సీ వారితో సమావేశం నిర్వహించారు. మొత్తం 28 డిస్నే డివైసెస్ సంబంధించిన ఏజెన్సీలు ఉండగా అందులో ఎనిమిది ఏజెన్సీలు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారికి పర్మిషన్ లెటర్, ట్రేడ్ లైసెన్స్, వారు నగర పాలక సంస్థకు పెట్టుకున్న అర్జీలు పరిశీలించారు. ఈసమావేశంలో డిస్నే ఫీ కమిటీ హెడ్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, కన్వీనర్ చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, సభ్యులు జాయింట్ డైరెక్టర్ (ఆమత్) డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సజన, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇంటూరి శాంత కుమారి,** భర్త: ఇంటూరి గోపి, వయస్సు:27 సం॥, నివాసం : ఇ.నెం. 7-93, పెనుగంచిప్రోలు గ్రామం మరియు మండలం, కృష్ణ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి :ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ ॥డి॥, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామపంచాయితీ లిమిట్స్‌లో ఉండబడిన పెనుగంచిప్రోలు గ్రామములోని ఆర్.యస్.నెం.446/2బి దాఖలా య.1.38 సెంట్లు పూరా భూమి ప్లాట్సు వారిగా విభజించగా ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.14 దాఖలా 0.3 సెంట్ల 323 చ॥లిం.లు (లేక) చ॥గ॥ 160.83 లు, **డాక్యుమెంట్ నెం.351/2020** ఖాళీ నివేశన స్థలం, కట్టడములు ఏమి లేవు, ఈ ఆస్తి డోర్ నెం. 7-197 రు కు సమీపంలో కల దాని స్థిరాస్థి యొక్క హద్దులు : **తూర్పు** : అ॥ 30 లు ఈ నెంబరులో రాకపోకల నిమిత్తం నాచే వదలబడిన లిం. 25లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణము** : అ 48లు ప్లాట్ నెం. 15 దాఖలా స్థలం, **పడమర** : అ 30 లు జవ్వాజి కృష్ణారావు , వి. ప్రియాంక గార్ల భూమి, **ఉత్తరం** : అ 48.6లు ప్లాట్ నెం.13 దాఖలా స్థలం.

జి.హరేంధర్ రెడ్డి, అడ్వకేట్
ఖమ్మం, సెల్ :9848022542

అంబేద్కర్ కాలనీలో మందిర ప్రతిష్ఠ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీ రెండో లైన్లో శుక్రవారం ఉదయం బేతస్త ప్రేయర్ టవర్ ఆధ్వర్యాన నూతన మందిర ప్రార్థనా గోపురం ప్రతిష్ట జరిగింది. సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ పి.ప్రకాశం, సంపూర్ణమ్మ దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ పి.ఎస్.విద్యాసాగర్, ప్రభ జ్యోతి, అంబేద్కర్ కాలనీ పెద్దలు, సంఘ పెద్దలు, సంఘస్తులు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

మందిర ప్రతిష్ఠ చేస్తున్న సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ పి.ప్రకాశం, సంపూర్ణమ్మ చిత్రంలో విద్యాసాగర్

నేటి నుండి ప్రపంచ తెలుగు రచయితల మహాసభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈనెల 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటలోని కెబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల ఆరవ మహాసభ జరుగుతుందని శాసనసభ్యులు, రచయిత మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. కెబిఎన్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం, విజయవాడ కాకరపర్తి భావనారాయణ (కెబిఎన్) కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. మీడియా సమావేశంలో ఎన్‌కెపివివి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు తెలుగు రచయితల సంఘం గౌరవ కార్యనిర్వాహక అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి.వి.పూర్ణచంద్, కెబిఎన్ కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పింఛన్లపై నిలదీత

పూర్తయిన లక్ష గృహాలు ఇంటి తాళాలు అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టనుందని అధికారులు తెలిపారు. అర్హులకు గృహాలు మంజూరు చేసేందుకు ప్రస్తుతం డిమాండ్ సర్వే జరుగుతోందని తెలిపారు. కేసరపల్లిలో జగనన్న కాలనీకి అప్రోచ్ రోడ్డు లేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని సభ్యులు కోరారు. 15వ ఆర్థిక సంఘం మొదటి త్రైమాసికం నిధులు విడుదల

గ్రామ పంచాయితీలకు 15 ఆర్థిక సంఘం మొదటి త్రైమాసికం నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. సర్పంచులు, ఎంపిటీసీ, జడ్పీటీసీల గౌరవ వేతనాల చెల్లింపునకు బడ్జెట్ విడుదలైనట్లు ఇన్చార్జి డిపిఒ, జెడ్పీ సీఈవో కన్నమ నాయుడు తెలిపారు.

ఉపాధి హామీ కింద పండ్ల మొక్కలు నాటండి

ఉపాధి హామీ చట్టం అమలుపై జరిగిన చర్చలో రోడ్ల వెంబడి కేవలం మొక్కలు నాటడం కంటే పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పండ్ల మొక్కలు నాటితే ఎంతో ఉపయోగంగా ఉంటుందని చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ చట్టం కింద రోడ్లు, డ్రైన్లే కాకుండా ఇతర పనులు చేపట్టాలని సభ్యులు సూచించారు. జిల్లాలో ఇలాంటివి 1100 పనులను గుర్తించి మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. "స్వర్ణ పంచాయితీలు" కింద ఇంటింటి సర్వే జరుగుతోందన్నారు.

3వ స్థాయి సంఘంలో వ్యవసాయంపై జరిగిన చర్చలో ఖరీఫ్ పూర్తయిందని, ధాన్యం సేకరణ జరుగుతోందని, రబీకి సంబంధించి ఈక్రాప్ నమోదు జరుగుతోందని అధికారులు తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణలో రైతులు ఎదురవుతున్న సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. తేమశాతం 21 శాతం ఉన్నా మద్దతు ధరలు ఇస్తామని సిఎం ఇచ్చిన హామీ అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని అధికారులు సమాధానం ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో 3.50 లక్షల ఎంటి ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్ఎస్‌కెల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో మిల్లర్లే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధరలు రాకుండా చేస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో రైస్ మిల్లుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని అధికారులకు చైర్పర్సన్ సూచించారు. అనంతరం విద్య వైద్యం అంశంపై 4వ, స్త్రీ సంక్షేమంపై 5వ, సాంఘిక సంక్షేమంపై 6వ, ఆర్థికం, పనులు 1, 7వ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. స్థాయి సంఘ సమావేశాల్లో ఆయా అంశాలకు సంబంధించిన జడ్పిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ప్రైవేటుపరం చేయొద్దు

వంటి విదేశీ యాప్‌ల వలన ఆటో కిరాయిలు తగ్గి పోయాయని, దీంతో ఆటో, మోటార్ కార్మికుల కుటుంబాలు గడవలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తూర్పు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శులు బి.రూబెన్ కుమార్, ఎం.హనుమంతరావు, విజయవాడ సిటీ వర్కర్స్ యూనియన్ నగర నాయకులు డి.కోటయ్య, ఎ.నాగబ్రహ్మం, జె.సూర్యనారాయణ, ఎం.కొండలరావు, ఎన్.రాఘవ, పగడాల గణేష్ (చిన్నా) డి.కాలేశ్వరరావు, బి.విజయ్, ఎం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Municipal Administration department

PEDANA MUNICIPALITY

e- Procurement notice

Name of the work :

1) Laying of CC road and culvert from Vutukuri Savitri house (D.No.17/568-6) to Sala Bramham house (D.No. 17/612-6) in 8th ward of Pedana Municipality under 15th FC 2022-23 2nd instalment.

Estimate Contract Value: - Rs. 8,31,548/- (1 work)

Last date/Time of receipt of tender : 10-01-2025 at 5:00 PM

Name and Address of the Municipal Commissioner:
Municipal Commissioner, Pedana municipality
PIN Code No: 521166 Fax: 08672-248639

Further details can be seen @ e procurement market place
http://tender.apeprocurement.gov.in

Sd/- M.GOPALA RAO,
Commissioner, Pedana Municipality.

INTHE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT MOVVA
O.S. NO. 93/2021

Between :
Indian Bank Movva. rep by its Branch Manager, Movva, Krishna Dist. ... Plaintiff
Vs
1) Vuppala Venkata Koteswaralu
2) Addanki Nirikshana Rao ... Defendants
To,
D1 : Vuppala Venkata Koteswarlu,
S/o Venateswara Rao, Hindu, aged about 42 years, Properties, R/o D.No. 5-43, Pedasanagallu Village, Movva Mandal, Krishna dist.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన ఉప్పల వెంకట కోటేశ్వర్లు అయిన మీకు దావా సమను నిమిత్తం చివరిసారిగా ది. 8-1-2025 నాటికి వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, లేదా మీ తరఫు ప్లీడరు ద్వారా గానీ పై నెంబరు కోర్టునందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం దావా సమను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 8-1-2025
మొవ్వ
ది.26-12-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ :**9949988835**

INTHE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT MOVVA
O.S. NO. 120/2023

Between :
State Bank of India, Lakshmi puram, rep by its Branch Manager, Movva, Krishna Dist. ... Plaintiff
Vs
D1) Vanaparla Sujatha
D2) Vasipalli Kumari ...Defendants
To,
D2 : Vasipalli Kumari S/o Raju, Hindu, aged about 41 years, Properties, R/o Narayana Rao Nagar, Challapalli Village, Challapalli Mandal, Krishna dist, Jr.CJC Movva

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన వసిపల్లి కుమారి అయిన మీకు దావా సమను నిమిత్తం చివరిసారిగా ది. 8-1-2025 నాటికి వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, లేదా మీ తరఫు ప్లీడరు ద్వారా గానీ పై నెంబరు కోర్టునందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం దావా సమను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 8-1-2025
మొవ్వ
ది.26-12-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ :**9949988835**

IN THE COURT OF THE CIVIL JUDGE(JUNIOR DIVISION) AT MOVVA
OS No.132/2023

Between:-
State Bank of India, Lakhsmipuram Rep by its Branch Manager ...Plaintiff
Vs
D1 Gudiseva Anasuya
D2 Dara Prasanth ...Defendants
To,
D1: Gudiseva Anasuya D/o. Narasimha Rao, R/o Rama Nagaram, Challapalli Village, Challapalli Mandal, Krishna District-521001. Jr.CJC MOVVA

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన గుడిసేవ అనసూయ అయిన మీకు దావా సమను నిమిత్తం చివరిసారిగా ది.8-1-2025 నాటికి వాయిదా అయ్యి ఉన్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని లేదా మీ తరపు ప్లీడరు ద్వారా గాని పై నెంబరు కోర్టునందు ఉదయం 10-30 గంటలకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చగలరు. కానిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం దావా సమను ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా:8-1-2025
మొవ్వ,
తేది:26-12-2024 ఇట్లు
సనకా రఘురామప్రసాద్,
న్యాయవాది, అవనిగడ్డ,
సెల్ నెం.**9949988835.**

విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ

వైసిపి నిరసనలు

గన్నవరం మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మచిలీపట్నంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విద్యుత్ ఛార్జీల పెంపుపై వైఎస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మచిలీపట్నంలో వైసీపీ నేతలు విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ డీఈ లేకపోవడంతో ఆయన కుర్చీకి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిందని నాయకులు విమర్శించారు. ఈ ధర్నాలో మేయర్ వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సిలార్ దాదా,లంకె వెంకటేశ్వరరావు, బందేల థామస్ నోబుల్,గూడవల్లి నాగరాజు,కార్పొరేటర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పేరుతో పేద ప్రజలను దోచుకుంటుందని, పెంచిన విద్యుత్ ధరలను వెంటనే తగ్గించా లని పెడన వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము డిమాండ్ చేశారు. శుక్రవారం పట్నంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి తోటమూల విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయానికి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఏ ఈ ఏడుకొండలకు వినతి పత్రా న్ని అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇప్పటికే యూనిట్కు రూపాయి 20 పైసలు చొప్పున పెంచారని, సంక్రాంతి అనంతరం రెండో దఫాగా మళ్లీ పెంచే క్రమంలో ఉన్నారన్నారు. వీటి వలన రాష్ట్ర ప్రజలకు 15 వేల కోట్లపైగా భారం పడుతుందన్నారు. గూడూరు, పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు అలాగే ఎంపిటీసీలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ చార్జీలు ఎన్‌డిఏ ప్రభుత్వం పెంచి పేద ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేయటానికి కుట్ర చేస్తున్నారని ఆ ఛార్జీలు పెంపుదలను వెంటనే ఉప సంహరిం చుకోవాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గన్నవరం విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజినీర్ వెంకట రాజుకి గన్నవరం జడ్పీటీసి ఎలిజబెత్ రాణి, భాపులపాడు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు నక్క గాంధీ నాయకత్వన వినతిపత్రంపత్రం ఇచ్చారు. ఎంపీటీసీ తిరివిది రవి, వైస్సార్సీపీ నాయుకులు దయాల విజయ నాయుడు, క్రిస్టియన్ సెల్ నాయకుడు కిరణ్,ని డమర్తి రామారావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని మాజీ ఎమ్మెల్యే పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో సబ్ స్టేషన్ వద్దకు తరలి వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఈకి వినతి పత్రం అందజేశారు. అవనిగడ్డ, కోడూరు జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, యాదవ రెడ్డి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్లు రేపల్లె శ్రీనివాసరావు, గరికపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నలకుర్తి రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** గంగూరు సబ్ స్టేషన్ ఎఇ కార్యాలయం వద్ద పెనమలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పోరుబాటను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవభక్తుని చక్రవర్తి మాట్లాడుతూ కరెంట్ చార్జీలను పెంచబోమని ప్రజలకు హామీ ఇచ్చి ఆరు నెలలు గడవక ముందే 6వేల కోట్లు ఒకసారి, 9వేల కోట్లు ఒకసారిగా మొత్తం 15వేల కోట్ల రూపాయలు భారం మోపడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

ట్రక్ ఆటో ఢీకొని వ్యవసాయ కార్మికుడు మృతి

- మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గుడివాడ (పామర్రు) : ట్రక్ ఆటో ఢీకొని ఓ వ్యవసాయ కార్మికుడు వ్యక్తి మరణించగా, మరో ఇద్దరు గాయపడిన ఘటన పామర్రు మండలం జుజ్జువరం గ్రామంలో చోటుచేసుకుంది. పామరు పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున విజయవాడ - మచిలీపట్నం ప్రధాన రహదారి సమీపంలో కాలకత్యాలు తీర్చుకునేందుకు కొంతెన రాము (50), రెడ్డి ఈశ్వరరావు, రెడ్డి సత్యం వెళ్లారు. ఆ సమయంలో ఓ గుర్తు తెలియని కూరగాయల ట్రక్ ఆటో వీరిని ఢీకొని తిరగబడింది. దీంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను 108 వాహనంలో మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలి స్తుండగా, మార్గమధ్యంలో కొంతెన రాము మరణించాడు. గాయపడిన రెడ్డి ఈశ్వరరావును, రెడ్డి సత్యంను ఆస్పత్రికి తరలించారు. వీరు ముగ్గురూ విజయ నగరం జిల్లా బొబ్బిలి గ్రామం నుంచి కూలి పనుల నిమిత్తం జుజ్జవరం వచ్చినట్లు పామర్రు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరిని ఢీకొట్టిన ట్రక్ ఆటో ఘటన జరిగిన కొద్దిసేపటికి అక్కడి నుండి వెళ్లిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు పద్మ జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ ఆర్థిక వితరణతో 120 స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ సభ్యులు యస్. పరంధామయ్య, జంగం మోహనరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దగ్ధమైన వరికుప్పలు పరిశీలిస్తున్న పోలీసులు

వ్యాసరచన పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అవనిగడ్డ : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి వకత్వ వ్యాసరచన పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎన్ వి నరసింహారావు తెలిపారు. శుక్రవారం ఆ విద్యార్థులను అభినందిస్తూ విలేకరులతో మాట్లాడారు. కళాశాలకు చెందిన విద్యార్థులు బండినాగ సౌమ్య వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించగా వకత్వ పోటీలలో చందు, సాయి కష్ణ ద్వితీయ స్థానం సాధించినట్లు చెప్పారు. వీరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ 5 వేల నగదు బహుమతిని ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న యలవర్తి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ డెమొక్రటిక్ అసోసియేషన్ గుడివాడ డివిజన్ అధ్వర్యంలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలను స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు యలవర్తి శ్రీనివాసరావు, కిలారపు రంగప్రసాద్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలలో గుడివాడ గుడ్లవల్లేరు, పామర్రు, నందివాడ, మండలాల ఎంఈఓలు, 33 ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, 33 రకాల ఈవెంట్లు, సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్, మూడు రకాల విభాగాలలో 1300 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, కష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కమిటి సభ్యులు నిమ్మగడ్డ శివశంకర్, కొమ్మినేని సాంబశివరావు, బొప్పన విజయ భాస్కర్, రెడ్డి, రఫ్జీ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరికుప్పలు దగ్ధం

ప్రజాశక్తి-కోడూరు : వరికుప్పలు దగ్ధమైన సంఘటన కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కవానిదారి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అప్పికట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) కి చెందిన 2.5 ఎకరాలలోని వరి కుప్పలు శుక్రవారం ఉదయం గుర్తుతెలియని దుండగులు తగల పెట్టారని గ్రామస్తులు వాపోతున్నారు. 2 ఎకరాల 50 సెంట్లలో విడివిడిగా కుప్పలు వేయగా 2 కుప్పలు తగలబడడంతో వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు కన్నీటి పర్వంలో మునిగారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. గతంలో కూడా ఇదే గ్రామంలో వరికుప్పలు తగల పడటంతో గ్రామంలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరణ



కంకిపాడు మండలంలో అర్జీలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని భూ సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులకు రైతులు అర్జీలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బి లోకరాజు, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఎమ్ ఆర్ ఐ పి. శివకుమార్, కొండాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు , రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో లంక భూములు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. మద్దూరు గ్రామంలో ఆరున్నర ఎకరాల భూమిని ది మద్దూరు ఫీల్డ్ కోపరేటివ్ లేబర్ మ్యూచువల్ ఏడెడ్ లిమిటెడ్‌కు ప్రభుత్వం లీజు నిమిత్తం ఇచ్చిందని, దానికి పట్టాలు ఇవ్వాలని కోరారు. సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు పి దుర్గాప్రసాద్, సిపిఎం నాయకులు పీతా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా పోలీసు అధికారులతో జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి, జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా కషి చేయాలన్నారు. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజల ఆనందాన్ని కాపాడడంతో పాటు వారి భద్రత ముఖ్యమని పేర్కొన్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిరోధించాలని సూచించారు. అలాగే నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాలలో ఎక్కువమంది గుమిగూడి కేక్ కటింగ్ లు నిర్వహించకుండా, అధిక మొత్తంలో బాణ సంచాలు కాల్చకుండా, చూస్తూ ప్రజాజీవనానికి ఆటంకం కలగకుండా చూడాలని తెలిపారు.

విద్యుత్ ఛార్జీలపై వైసిపి నిరసనలు

విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన సిఎం మాట నిలబెట్టుకోవాలని, వెంటనే ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యుత్ ఛార్జీల భారాలను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు నిర్వహించారు.

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. కరెంటు ఛార్జీల బాదుడుపై ధర్నా చౌక్‌లో చేపట్టిన వైఎస్సార్ సీపీ పోరు బాటకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ.. అందరూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లి గాంధీనగర్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో ఏఈ వెంకటేశ్వరరావుకు మల్లాది విష్ణు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లాదివిష్ణు మాట్లాడారు. ఈ **మైలవరం :** గృహ వినియోగదారులపై మోపిన కోట్లాది రూపాయల విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే తగ్గించాలని వైసిపి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై కరెంటు ఛార్జీల బాదుడుపై వైసిపి పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ ఛార్జీల పెంపుతో అంధకార ఆంధ్రప్రదేశ్ అవుతుందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఎఇ రమేష్ బాబుకు అందజేశారు. **నందిగామ :** పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతూ వైసిపి పోరుబాట నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో గాంధీ సెంటర్ నుండి విధ్యుత్ శాఖ డిఇ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ , మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, నెరవేర్చకుండా, భారాన్ని మోపాటాన్ని ఖండించారు. **తిరువూరు :** వైసిపి ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మీపురం సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. **జగ్గయ్యపేట:** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా డిపో సెంటర్ వద్ద ఉన్న కరెంటు ఏ డి ఆఫీస్ నందు సబ్ స్టేషన్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. అనంతరం కరెంట్ ఆఫీస్ ఎ.డి కి విద్యుత్ ఛార్జీలు భారంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వినతి పత్రం అందజేశారు. రాష్ట్రస్థాయి నాయకులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీపీలు, గ్రామ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.**వన్‌టౌన్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కరెంటు చార్జీల పెంపు తగ్గించాలని కోరుతూ 43వ డివిజన్ వైఎస్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా రామరాజ్యనగర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సంబంధిత ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, పడిగపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటిరెడ్డి, ఇర్ఫాన్, బంకా విజయ, కర్నాటి రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరం సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న జోగిరమేష్, తదితరులు

విజయవాడలో ఆందోళన చేస్తున్న విష్ణు, తదితరులు

వన్‌టౌన్ 43వ డివిజన్‌లో వినతిపత్రం ఇస్తున్న వెలంపల్లి

శాస్త్రీయ నృత్య ప్రదర్శన

విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : శాస్త్రీయ నృత్య ప్రదర్శన పోటీలలో తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారు. ఆదర్శ కళానాలయం శాస్త్రీయ నృత్య నీరాజనం వారు హైదరాబాదులో జాతీయస్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వ హించారు. ఈ పోటీలలో నాగార్జున పాఠశాల విద్యార్థులు సీనియర్స్ విభాగంలో నాళ్ళ లక్ష్మి నాగసాయి ప్రణీత మొదటి స్థానం, జూనియర్ విభాగంలో నల్లా వెంకట తోయజాక్షి ప్రథమస్థా నం కైవసం చేసుకూన్నారు. ఈనత్య పోటీలకు పలు రాష్ట్రాల నుండి బాల, బాలికలు ప్రదర్శించారు. ఆంధ్ర రాష్ట్రం నుండి తమ పాఠశాల విద్యా ర్థులు బహుమతులు సాధించటం గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సి పాల్ కె.నరసింహారావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థి నులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

హెచ్‌బి కాలనీ పార్కులో కొత్త వెలుగులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాలతో భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ పరిధిలోని 300 ఎస్‌ఎఫ్‌టి, 450 ఎస్‌ఎఫ్‌టి నివాస సముదాయాల వద్ద గల ఉద్యానవనాల్లో కొత్త ఐమాక్స్ లైట్స్ పవర్ పోల్స్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. గతంలో ఆ ప్రాంతం చీకటిగా ఉండటంతో స్థానిక ప్రజలు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సుజనాను కోరారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు లైట్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో ఆ ప్రాంతంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిఎం మాట నిలబెట్టుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యుత్ ఛార్జీలు పెంచనన్న ముఖ్యమంత్రి మాటనే నిలబెట్టుకోవాలని సిఐటియు నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు, ట్రూ అఫ్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు వద్దే వద్దని కోరుతూ శుక్రవారం సిఐటియు పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో కరెంటు బిల్లులు దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినీతి ఆదానితో చేసుకున్న ఒప్పందాల్ని రద్దు చేయాలని జనవరి 7వ తేదీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్కు సామూహిక విన్నతి రాయబారాల్లో ప్రజలందరూ పాల్గొనాలన్నారు. అనంతరం 37వ డివిజన్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ సత్యబాబు, యూనియన్ నగర సర్కిల్ కార్యదర్శి ఈ. సాములు, వియోకొండ మహేష్, బాబురావు, సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు దహనం చేస్తున్న సత్యబాబు తదితరులు

తిరుమల యాత్రికులకు ఉచిత రైలు టికెట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవాలనుకునే పేద యాత్రికులకు ప్రవాసాంధ్రుడు గొలగాని రవికృష్ణ ఆధ్వర్యంలోని గొలగాని చారిటబుల్ ట్రస్ట్ (జిసిటి) ద్వారా ఉచితంగా రైల్వే టిక్కెట్లను అందజేయడం అభినందనీయమని కార్పొరేటర్ ఉమ్మడి చంటి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'తిరుమల తిరుపతి యాత్ర సేవ' పథకం ద్వారా ప్రతినెల పేద భక్తులకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం నిమిత్తం విజయవాడ నుంచి తిరుపతి వెళ్లి వచ్చుటకు ప్రయాణ ఖర్చులు అందజేయడం ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకంలో మొదటి సారిగా 18 మంది భక్తులకు రైల్వే ప్రయాణ టికెట్స్ రిజర్వేషన్ టికెట్లు విజయవాడ వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని ట్రస్ట్ కార్యాలయంలో పంపిణీ చేశారు.

పట్టపగలే చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి- నందిగామ : బైక్‌పై భార్యా భర్తలు జగ్గయ్యపేట వైపు వెళుతుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ దొంగ మహిళ మెడలో ఉన్న 25 గ్రాముల గొలుసును దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వైవియల్ నాయుడు తెలిపారు.

ఆరు నెలలుగా తెరుచుకోని తూనికల శాఖ కార్యాలయం

ప్రజాశక్తి - నందిగామ : తూకాల్లో మోసాలు జరుగుతుంటే నందిగామలో తూనికల కొలతల శాఖ అధికారి ఎక్కడ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నందిగామలో తూనిక శాఖ కార్యాలయం ఆరు నెలల నుండి తాళం వేసి ఉంచారు. తూకాలు, మోసాలను అరికట్టాల్సిన తూనికల కొలతల శాఖకు కొన్నేళ్లుగా ఇన్చార్జీలే దిక్కుగా మారారు. క్షేత్రస్థాయిలో కనీస పర్యవేక్షణ కొరవడటంతో తూకాల్లో మోసాలను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు ఉండటం లేదు. ఇన్చార్జీలుగా ఉన్న వారు తప్పని పరిస్థితులలో చేయాల్సిన తనిఖీలకు మాత్రమే వచ్చి వచ్చి వెళ్తున్న విషయం ఎవరికీ సమాచారం కూడా లేదు. నందిగామ పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో జరిగే తూకాలను తనిఖీ చేసిన సందర్భాలు ఎక్కడా లేవు. దీంతో వ్యాపారులు యథేచ్ఛగా మోసాలు కొనసాగిస్తున్నారు.ఆరు నెలలైనా ప్రభుత్వ కార్యాలయాన్ని తాళం వేసి ఉంచారు. ప్రభుత్వ అద్దె చెల్లిస్తూ కనీసం ఏ ఒక్క అధికారులు లేకపోయినా దానికి సంబంధించిన అటెండర్ కూడా లేదని సమాచారం. దీనిని వెంటనే ఆర్డీవో పరిశీలించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

కాంటాక్ట్ లెన్స్‌ల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కాంటాక్ట్ లెన్స్ వాడకంపై నగరంలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ లో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్వీపీఈఐ ఆప్టోమెట్రిస్ట్, కాంటాక్ట్ లెన్స్ స్పెషలిస్ట్ మనీష్ భగత్ మాట్లాడుతూ కాంటాక్ట్ లెన్స్ గురించి చాలామందికి అనేక భయాలు, అపోహలు ఉంటాయనీ కాంటాక్ట్ లెన్స్ సందేహాలను నివృత్తి చేసేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వక్రీభవన లేదా చికిత్స లేదా సౌందర్య ప్రయోజనాలు కోసం కంటి కార్నియా పైన అమర్చే ఒక వైద్య పరికరం అన్నారు. కంటి చూపును సరిదిద్దేందుకు కళ్ళాద్దాలకు బదులుగా కాంటాక్ట్ లెన్స్ వినియోగిస్తారన్నారు. కళ్ళజోడుతో పోలిస్తే ఇవి చక్కని దృషిని అందిస్తాయనీ, కళ్ళ అద్దాలకు కలిగే ప్రతిబింబాల ఇబ్బందులుండ వన్నారు. సాంప్రదాయక అద్దాలతో సరికాక సవాలుగానున్న నిర్దిష్ట కంటి చూపు కోసం కాంటాక్ట్ లెన్స్‌లు రూపొందించ బడ్డాయన్నారు. ఈ కాంటాక్ట్ లెన్స్‌లు సౌందర్య రూపాన్ని మెరుగు పరుస్తాయన్నారు. కాంటాక్ట్ లెన్స్ నిపుణుడిని సంప్రదించి, కార్నియా వక్రతను ప్రాథమిక స్కాన్‌లు ద్వారా సూచించిన కాంటాక్ట్ లెన్స్ వాడాలని చెప్పారు. బ్రాండును బట్టి ధర ఉంటుందన్నారు. స్నానం, ఈత సమయాలలో తీసివేయాలన్నారు. లెన్స్‌లను శుభ్రతకు భద్రపరచుటకు నిపుణులు సిఫార్సు చేసిన వాటిని మాత్రమే ఉపయోగించాలని చెప్పారు

పిఆర్‌టియు జిల్లా నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - జి.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా పిఆర్‌టియు (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) జిల్లా కార్యదర్శిగా జి.కొండూరుకు చెందిన సోలా రాఘవ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండోసారి సోలా రాఘవ రాజును ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సమావేశం జి.కొండూరులోని సెయింట్ జోసెఫ్ యుపి స్కూల్లో జిల్లా అధ్యక్షులు షేక్ నవాబు జానీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా యూనియన్ బలోపేతానికి సంబంధించిన అంశాలను, అనేక ఉపాధ్యాయుల సమస్యల గురించి చర్చించారు. రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడారు. అనంతరం జరిగిన యూనియన్ ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా షేక్ నవాబ్ జానీ, కార్యదర్శిగా రాఘవ రాజును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోసూరు రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాఘవ రాజు

దుస్తులు వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : దాతృత్వంతో పాఠశాలకు చెందిన 24 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు (పదివేల రూపాయలు విలువచేసే) వితరణగా అందజేయడం సంతోషమని పెనుగలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు కృష్ణ ఫర్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సంగేపు దేవదర్శనం జ్ఞాపకార్థం కుమారుడు చిన్న గురువు ఈ దుస్తులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమాలు పిఇటి అంజయ్య, ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి - గంపలగూడెం : నూతనంగా రాష్ట్ర ఎస్సి (మాదిగ) కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియను మండలానికి చెందిన వివిధ ప్రజాసంఘాల నాయకులు సత్కరించారు. మేడూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి మంచి చేయాలని కోరారు. మోదుగు డేనియల్, లక్ష్మణరావు, మల్లవరపు కుటుంబరావు, మారా బత్తుల సునంద రావు, ఇనపనూరి శంకర్రావు, తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

అన్నదానం మహాభాగ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్

అత్యంత నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామిని మండల దీక్షగా ఆరాధించే అయ్యప్పస్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యమని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గొల్లపూడి అయ్యప్పస్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాఅన్నదాన కార్యక్రమంలో శుక్రవారం బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బుద్ధప్రసాద్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

కూచిపూడి పతాక సర్వోత్సవాలు ప్రారంభం

- ఆకట్టుకున్న నాట్యాంశాలు

ప్రజాశక్తి - చల్లపల్లి : కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీ సిద్ధేంద్ర యోగ కూచిపూడి కళా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు ప్రారంభమ య్యాయి. మొదటి రోజు ప్రదర్శించిన పలు అంశాలు ఆహుతులను అలరించాయి. విదేశాల్లో స్థిరప డిన ప్రవాస భారతీయుల నాట్యంతోపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో నాట్య ప్రచారం నిర్వహిస్తున్న కళాకారులు ప్రదర్శించిన అంశాలు జనరంజికమ య్యాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళా పీఠం విద్యార్థులతో రంగ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ చింతా రవి బాలకష్ణ శిష్య బందం ప్రదర్శించిన మోహిని భస్మాసుర నత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది. మణాళిని సలాది బాలార్కకోటి (కళ్యాణి రాగం, ఆదితాళం), పసుమర్తి మత్యుంజయ సూర్య స్తుతి (సౌరాష్ట్రరాగం, రూపకతాళం), పసుమర్తి కుమార దత్త బందం రుద్ర నత్య రూపకం ప్రదర్శించారు. పద్మ రాగిణి

పుట్టు పరిపాహి గణాధిప (సావేరి రాగం, ఆదితాళం), జగదానందకారక (నాటరాగం, ఆదితాళం) అంశాలను, అభినయ నాగజ్యోతి శివతరంగం (రాగ మాలిక, ఆదితాళం), సుధీర్‌రావు : జయ జయ దుర్గే నారాయణ తీర్థ తరంగం (రాగమాలిక, ఆదితాళం)ను, జ్వాలాశ్రీ కళ మహాగణపతి: (నాటరాగం, ఆదితాళం), ఆడరో పాడరో అన్నమాచార్య కతి (రాగమాలిక, ఆదితాళం), దరువు తిల్లానా (సురతిరాగం మిశ్రచాపు తాళం) ప్రదర్శించారు. అమేయకింగ్: సిద్ధేంద్ర స్తుతి (రాగమాలిక, ఆదితాళం), ప్రొఫెసర్ పసుమర్తి రామలింగ శాస్త్రి శిష్యబందం యామినీ రెడ్డి కెపి విశ్వనాథ్ అర్ధనారీశ్వర స్తోత్రం (రాగమాలిక, ఖండచాపుతాళం), అఖిలాండేశ్వరి (ద్విజావంతిరాగం, ఆదితాళం) లను, ప్రణమ్య సూరి పద్మావతి దరువు: (కాంబోజిరాగం, ఆదితాళం)ను అభిజిత్ దాస్ : దశావతారం (మోహన కళ్యాణి రాగం, మిశ్ర చాపు తాళం), సంచర ధధర అష్టపది (రాగమాలిక, ఆదితాళం)ను ప్రదర్శిం చారు. నాట్యరత్న మాడభూషి రమణ సిద్ధి ఆముక్తమాల్యద (గోదా కళ్యాణం) నత్యరూపకం ప్రదర్శించారు. ఉదయం 11 నుండి రాత్రి 11 గంటల వరకు నిరాటంకంగా 10 గంటలపాటు కొనసాగిన నాట్య ప్రక్రియకు ప్రేక్షకులు హర్షద్వానాలతో జేజేలు పలికారు. ఉత్సవాల ప్రారంభో త్సవంలో భాగంగా ఉదయం నగర సంకీర్తన, విద్యార్థులకు నాట్య శిక్షణ, అనంతరం నిశ్చితార్థులైననాట్యా ప్రదర్శన పూర్వక నాట్య సదస్సులను నిర్వహించారు.

మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి విక్టర్‌బాబు

జాబ్‌మేళాలో 13 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి, సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఏ- సిడాప్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 13 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి విక్టర్ బాబు, జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి డాక్టర్ పి నరేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 27 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 13 మంది ఎపిక య్యారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్కిల్ హబ్ ఇంచార్జ్ ముత్యాల వెంకటేశ్వరరావు, ఏపీఎస్ ఎస్ డి సి సంస్థ సిబ్బంది జి పద్వీజ, ఆర్ ప్రశాంత్‌కుమార్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కనకదుర్గ కుటుంబానికి న్యాయం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సావరగూడెం గ్రామంలో భూమి కోసం 14 ఏళ్లుగా పోరాడుతున్న కనకదుర్గ అనే వృద్ధురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు రెవిన్యూ అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ సావరగూడెం గ్రామానికి చెందిన అంగజాల కనకదుర్గ అనే వద్ధురాలు తన కుటుంబానికి చెందిన 1.09 ఎకరాల భూమిని కాజేయడానికి కొంతమంది పెద్దలు ప్రయత్నిస్తున్నారని, ఈ విష యంలో అధికారులతో మాట్లాడి తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె పార్టీ దష్టికి తెచ్చిందన్నారు. 2010 సెప్టెంబర్‌లో కనకదుర్గ కోడలు లక్ష్మి చనిపోయినప్పుడు జరిగిన పెద్దల పంచాయతీలో కూతుళ్లకు అండగా ఉంటామని ఆమె కుటుంబ సభ్యులతో ఖాళీ స్టాంప్ పత్రంపై సంతకాలు చేయించు కుని అట్ల నాగేశ్వరరావు వద్ద పెట్టుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత సర్పంచ్ సహకారంతో ముస్తాబాద్ గ్రామానికి చెందిన మేడేపల్లి స్టాలిన్ ఆ భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. ఘటన సమయంలో మధ్య వర్తిగా వ్యవహరించిన సర్పంచి నాగేశ్వరరావు తన వద్ద ఉంచిన ఖాళీ స్టాంప్ పత్రాన్ని ముస్తాబాదకు చెందిన మేడే పల్లి స్టాలిన్ వద్ద రూ.పది లక్షలు తీసుకున్నట్లు నకిలీ అగ్రిమెంట్ సష్టించి కోర్టులో అర్ధంతరంగా కేసు వేసి గత కొన్నేళ్లుగా వేధిస్తున్నారని వద్ధురాలు వాపోయిందని ఆయ న చెప్పారు. ఈ విషయమై తహసీల్దార్ బాధితు రాలికి న్యాయం చేయాలన్నారు. అధికారులు స్పందించ కుంటే బాధితులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

ఉంగుటూరు మండలంలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిం చాలని సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ఉంగుటూరు లో సిపిఎం గ్రామ కమిటీ ఆద్వర్యం లో స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం, సర్దుబాటు ఛార్జీలపై నిరసన తెలుపుదాం అని సిపిఎం కృష్ణా జిల్లా కమిటీ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరెంట్ ఛార్జీలను పెంచభోమని, తగ్గస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. స్మార్ట్ మీటర్లు వద్దని వాటిని పెడితే పగలగొంటండని కూటమి నేతలు ప్రతిపక్షంలో ఉండగా ప్రగల్బాలు పలికి నేడు అధికారం లోకి రాగానే మాట మార్చి ప్రజల పై రూ.15484 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీల పేరుతో భారం వేశారన్నారు. ఈ నెల నుంచి విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు పాత మీటర్లను తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, గ్రామస్తులు నాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : సిపిఎం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలో కరెంటు ఛార్జీలు పెంపుకు అలాగే స్మార్ట్ మీటర్లకు నిరసనగా ఇంటింటికి కరపత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు చాలామంది తమకు గతంలో వచ్చే బిల్లు కన్నా అదనంగా 40 నుంచి 50 శాతం వచ్చిందని చెబుతున్నా రన్నారు. అలాగే ఈ స్మార్ట్ మీటర్‌తో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు వస్తే ఇంకా ప్రజల మీద విపరీతమైన భారాలు పడతాయని ప్రజలు భయపడుతున్నారన్నారు. అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే ఛార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యురాలు పి రజిని, ఎల్ సురేంద్ర, యలమర్తి కోటేశ్వరరావు, ఆలూరి విజయకుమార్, కాటం ఆగమనరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏపీఎస్ఆర్టీసీ ఆఅవనిగడ్డ ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం డిపో కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా తెలియజేయాలని కోరారు. ప్రయాణికులు 99592254 66 నెంబర్ కు ఫోన్ చేసి ప్రయాణవసరాలు సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు.

గ్రామీణ వైద్యులు యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడొద్దు: డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామీణ వైద్యులు యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడరాదని కష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శర్మిష్ఠ అన్నారు. గురువారం డిఎంహెచ్ కార్యాలయంలో కృష్ణా జిల్లా గ్రామీణ వైధ్యల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి. వెంకట రాజు, నెల్లి. రాంబాబు ఆధ్వర్యంలో ఉయ్యూరు ,అవినిగడ్డ, పెడన బంటుమిల్లి, ఏరియా నాయకుల బందం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డిఎంహెచ్వో ను మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా డాక్టర్ శర్మిష్ఠ మాట్లాడుతు గ్రామీణ వైద్యులు పరిధిని మించి వైద్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహా మండలి చైర్మన్ బడే. భావన నారాయణ, డి. రామకష్ణ రాజు, డి. రజనీ కాంత్, బి, మురళి, తిరుపతి. రాజు, పి రవీంద్ర, జిల్లా కార్య దర్శి ఎం. డి.బషీర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒతో గ్రామీణ వైద్యులు

ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : నేటి యాత్రిక జీవితంలో ఎక్కవ ఒత్తిడి వల్ల అనేక అనారోగ్యలను కొనితెచ్చుకుంటున్నామని, ఇలాంటి సమయంలో ఉల్లాసంగా కొంతసేపు గడిపేందుకు అహ్లాదకరం వాతవరణం ఎంతో అవసరమని, ముత్యల రవికూమార్ అధ్వర్యంలో ఏర్పాటు శ్రీవినాయక ఫన్ ఫెయర్ ఎగ్జిబిషన్ ఉపయెగించుకోవాలని అర్భన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక బైపాస్‌రోడ్డులో యలవర్తి గౌండ్స్‌లో ఏర్పాటు చేసిన శ్రీవినాయక ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ మాజీ ఐఎఫ్ఎస్ కాకోల్లు బస్మాకరరావు, రాష్ట్ర అర్యవైశ్య ఉపాధ్యకుడు గోకవరపు సునీల్‌కుమార్‌లతో కలసి పిన్నమనేని బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ప్రస్తుత కాలానికి అను గుణంగా ఏర్పాటు చేసిన స్టాల్స్, జెయింట్ విల్, పిల్లల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటేన్ ఎంతో ఆకర్షిణీయంగా ఉన్నాయన్నారు. ఈ కార్యాక్రమంలో టిడిపి నాయకులు కొలుసు రాజా, లోయ శివాజీ, వర్రే నాగరాజు, దార రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దృశ్యం

మెప్మా బజారును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 28న శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్వహించే మెప్మా బజారును సద్వినియోగం చేసుకోవాలని మెప్మా మేనేజర్ కె.ఇ.వి బస్మమేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘల సభ్యులు తయారు చేస్తున్న వస్తువులు, తిను బడారాలు, అమ్మకాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. వివిధ రకాల సేవలను అందించే ప్లంబర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, టి.వి, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు రిపేరు చేసే వారు మీ పేర్లను ఈ మెప్మా బజారు వద్ద ఏర్పాటు చేసి ప్రత్యేక కౌంటర్లలో నమెదు చేసుకోవాలన్నారు. పేర్లు నమెదు చేసుకున్నవారికి నైపూణ్య అభివృద్ధి శిక్షణ ఎన్ఎస్‌డిసి ద్వారా ఇచ్చే సర్టిఫికేట్లుతో పాటు హెూమ్ ట్రైయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా జీవనోపాధి కల్పిస్తామన్నారు. పేర్లు నమెదు చేసుకునే వారు రేషన్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంక్ పాసుబుక్, పాస్‌పోర్టు సైజు ఫొటోను తీసుకురావాలన్నారు.

జనావాసాల మధ్య ఇటుక బట్టీలను తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం, పాతనాగులూరు గ్రామంలో జనావాసాల మధ్య ఇటుక బట్టీలను తొలగించాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం నుంచి విజయవాడ - విస్సన్నపేట ఆర్అండ్‌బి రహదారిపై స్థానికులు టెంట్ వేసి ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు, మైలవరం మండల సిపిఎం కార్యదర్శి సి హెచ్.సుధాకర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా గ్రామానికి ఆనుకొని ఇటుక బట్టీలను ఏర్పాటు చేయడం వల్ల, ఇటుకల తయారీకి ఉపయోగించే వరిపొట్టు, ఫ్లైయాష్, బుసక, పొగ, దుమ్ము ప్రజలు తినే ఆహారం, ఆహార పదార్థాలు, తాగునీటిలో కలుస్తోందన్నారు. దీంతో ఇక్కడ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఈ ఇటుక తయారీ ఆపాలని కోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసిందనీ అయినా ఇటుక తయారీ దారులు కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే ఈ గ్రామంలో శ్వాస సంబంధిత వ్యాధులు ప్రారంభం అయ్యాయని మండిపడ్డారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇటుక బట్టీలను తొలగించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని స్థానికులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొలుసు వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు కె.హరిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

మండలంలో నిబంధనలు ఉల్లంఘించి ఇటుక తయారు కేంద్రాలు విచ్చలవిడిగా పుట్టుకు వస్తున్నాయి. జనావాసాలకు దూరంగా ఉండాల్సిన ఇటుక బట్టీలు గ్రామాల్లో నివాస గృహాలకు ఆనుకొని ఉంటున్నాయి. సారవంతమైన భూములు పాడైపో తున్నాయి. ఎంతో సారవంతమైన భూములను ఇటుకల తయారీకి ఉపయోగించడం వల్ల ఇక్కడ భూములు ఇటుకల తయారీ సమయంలో పెట్టే మంటలకు భూమి తమ సారాన్ని కోల్పోయి ఎలాంటి మొక్క మొలవని పరిస్థితి ఏర్పడి వ్యవసాయానికి పనికి రాకుండా పోవడంతో భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రహదారికి ఆనుకుని - చెరువులకు దగ్గర ఇటుక బట్టీలు

మండలంలో నాగులూరు, పాత నాగులూరు, రంగాపురం, రెడ్డిగూడెం, మద్దులపర్వ, నరుకుళ్ళపాడు, అన్నేరావుపేట, రుద్రవరం గ్రామాల్లో ఉన్న చెరువులకు దగ్గరలో, ప్రధాన రహదారుల వెంబడి ఇటుక తయారు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రహదారిపై వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ఇటుక బట్టీల నుండి వచ్చే పొగ, వేడికి తట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. చెరువులకు సమీపంలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేయడంతో రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా, అనుమతి లేకుండా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టి బట్టీలకు తరలించించి సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

హై కోర్టు నుంచి స్టే తెచ్చినా స్పందించలేదు : కొలుసు వెంకటేశ్వరరావు, సర్పంచ్

2019 నుంచి పాతనాగులూరు గ్రామానికి ఆనుకొని ఇటుక బట్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇటుక బట్టీలను తొలగించాలని 2022 లో హైకోర్టు నుండి స్టే తెచ్చుకొచ్చాము. కానీ అధికారులు స్పందించలేదు. కనుక ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టాము

మా ఇంటి పక్కనే ఇటుక బట్టీ : సిహెచ్ లక్ష్మీ పాతనాగులూరు

ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. బట్టీల నుండి పొగ, దుమ్ము, బూడిద వచ్చి మేము వాడే ఆహార పదార్థాలు, తాగే నీటిలో పడటంతో నాకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు వచ్చాయి. అనారోగ్యానికి గురయ్యాను. ఈ సమస్య అందరికీ వస్తుందేమోనని భయంగా ఉంది.

సోలార్ స్మార్ట్ మీటర్ల కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో మక్కపేట గ్రామంలో దీప్తి ఎలక్ట్రికల్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ స్మార్ట్ మీటర్ల కార్యాలయాన్ని పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సోలార్ మీటర్ వల్ల కరెంట్ ఆదా చేసుకోవడమే కాకుండా అనవసరమైన భారం ప్రజలపై ఉండదన్నారు. ఈ సోలార్ స్మార్ట్ మీటర్ వల్ల ఎస్‌సి, ఎస్‌టిలకు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు. ఒకటో తారీఖు నుండి 30 వ తారీకు వరకు రీడింగ్ తీసుకుంటే 200 దాటితేనే ఎస్సీ ఎస్టీలకు బిల్లు కట్టేలా అదాని గ్రూపుతో ప్రభుత్వం ఒప్పంద కుదుర్చుకుందన్నారు. ముందు కమర్షియల్ వారికి సోలార్ స్మార్ట్ మీటర్లు అమర్చిన అనంతరం గృహాలకు ఈ సోలార్ స్మార్ట్ మీటర్లు బిగిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మక్కపేట గ్రామ సర్పంచ్ మల్లెల శివప్రసాద్, కరెంటు ఎఇ పి.రవికుమార్, ఆదాని గ్రూప్ జేఈ పూర్ణ, దీప్తి ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ సందీప్, మాజీ ఎంపిటిసి తాళ్ళూరి జీవమ్మ వెంకటరత్నం, కరెంట్ లైన్‌మెన్‌లు, హెల్పర్స్ పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడలో జరగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పి.గోపీ నాయక్ పిలుపు నిచ్చారు. మహా సభ జయప్రద కోరుతూ శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి గోడ పత్రిక ఆవిష్కరించారు. జీవో 77ను రద్దుచేసి పీజీ చదువుతున్నా విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ కు నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేసి పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు,రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్స్‌గా అన్నాచెల్లెళ్లు

ప్రజాశక్తి - తిరువూరు : అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు తిరు వూరుకు చెందిన అన్నా, చెల్లెళ్లు ఎంపిక య్యారు. 2025 ఏప్రిల్ 27న థాయిలాండ్ లో జరగనున్న పోటీల్లో

పాల్గొంటారని తండ్రి ఆలీ శుక్రవారం విలేకర్లకు తెలిపాడు. నవంబర్ 7 నుండి 10వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో తమ కుమారుడు, కుమార్తె ఉమర్ ముక్తార్(7వ తరగతి), బేబీ మన్హా ఉమైజా(5వ తరగతి)లు గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు.

కాపుసారా తయారీ కేంద్రాలపై దాడి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కాపుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 1050 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి ఒకరిని అరెస్టు చేసినట్లు సిఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. ఏ.కొండూరు మండలం గొల్లమండల తండాలో సారా తయారు చేస్తున్న కేంద్రాలను గుర్తించి బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. గంపలగూడెం మండలం, అమ్మిరెడ్డిగూడెంలో గుండ్ల కిశోర్ ను అదుపులోకి తీసుకుని రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి కారణమవుతున్న నాటుసారా తయారీని అరికడుతున్నట్లు తెలిపారు.

రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కారం

మండలాల్లో నిర్వహించిన సదస్సుల్లో అధికారులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లలోని చెవిటికల్లు రోడ్డుకు ఇరువైపులలున్న ఇళ్లను క్రమబద్ధీకరణ చేయాలని బాధితులు తహశీల్దార్ పి.జాహ్నవికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా స్థానిక చెవిటికల్లు రోడ్డుకి ఇరువైపులా సుమారు 300 కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరచుకున్న బాధితులకు న్యాయం చేయాలని ఇళ్ళ స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌సిఎం చర్చి వద్ద నుండి ర్యాలీగా అంబేద్కర్ బొమ్మకు పూలమాలవేసి అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కంచికచర్ల చెవిటికల్లు రోడ్డులోని ఇరువైపులా నివాసం ఉంటున్న ఇళ్లను క్రమబద్ధీకరణ చేయాలని రెవెన్యూ సదస్సులో విన్నవించుకున్నారు. కంచికచర్ల గ్రామంలోని ఆర్ఎస్ నెంబర్ 720/1, 721,719/1 మరియు722 గత 50 సంవత్సరాలుగా చెవిటికల్లు రోడ్డు ఇరువైపులా ఉన్న జిల్లా పరిషత్ స్థలమునందు నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తు ఉన్నామని అందుకు సంబంధించి తమ పెద్దలు 2002లో, 2008 లో ఫిర్యాదు చేయగా రిజల్యూషన్ నెంబర్ 245ను మార్చి 23న ఆమోదించినా ఇప్పటికీ న్యాయం జరగలేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ నివాసాలు తొలగించాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ సమస్యను సమగ్రంగా పరిశీలించి,పై అధికారుల సహకారంతో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి.కోట.కళ్యాణ్, స్థానిక పెద్దలు కేవీ, బ్రి.వాసు, మహ్మద్ అబ్దుల్ రజాక్, కట్ట దుర్గారావు, నరేష్ ,స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామ : మండలంలో ముప్పాళ్ళ గ్రామ రెవెన్యూ సదస్సులో నందిగామ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు ప్రోగ్రాంలో ఆర్డీవో పలు విషయాలపై మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలంటే గ్రామ పరిసర ప్రాంతాలు స్వచ్ఛంగా ఉండాలని కోరారు. ముప్పాళ్ళ గ్రామనికి నేషనల్ అవార్డు వచ్చిందని ఇలాంటి గ్రామలను తీర్చిదిద్దే ప్రతి గ్రామ నాయకులు గ్రామ ప్రజల్లో ఉండాలని కోరారు. తదుపరి ప్రభుత్వ విప్ నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వంకాయలపాటి రవికి ఆర్డీవో చేతుల మీదగా గ్రామ కూటమి నాయకులు అందజేశారు. **ఇబ్రహీంపట్నం :** మండల పరిధిలోని జమీ నవే పోతవరం (కేతనకొండ) గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఆర్డీఓ కె చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపుతామన్నారు. 1996లో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాల్లో పూర్వీకుల నుంచి తమకు సంక్రమించేలా పేర్లు మార్పులు చేయాలని లబ్దిదారులు సదస్సులో దరఖాస్తులు అందజేశారు. అనంతరం రీ సర్వేపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సదస్సులో తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలోని చెన్నారావుపాలెం గ్రామంలో గ్రామ రెవిన్యూ సదస్సు శుక్రవారం ఉదయం గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ సభకు తహశీల్దార్ షేక్ హుస్సేన్‌తో పాటు సిబ్బంది పాల్గొని భూ సమస్యలు రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మూడు అర్జీలు తహశీల్దార్‌కి అందజేశారు. రైల్వే నిర్మాణం కోసం రైతులు భూముల కోసం ఇప్పటికే సర్వే నెంబర్లు ప్రకటించి ఉన్నారు. రైల్వే లైన్‌నిర్మాణం కోసం పక్కా భవనాలు ఉన్న భూములు కూడా ప్రభుత్వ సేకరిస్తుందని నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు అందుతాయని తెలిపారు. **వత్సవాయి :** రెవెన్యూ సదస్సులను గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని వత్సవాయి తహశీల్దార్ స్వర్ణం నరసింహారావు అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు టైటిల్ లీడ్ అడంగల్‌లో తేడాలున్న, సర్వే నంబర్ తప్పులున్న, ఈ గ్రామ సభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మొత్తం 22 అర్జీలు వచ్చినట్లు తెలిపారు 11 అర్జీలు తడకలు ఉన్న సర్వేలను సరిచేయాలని, మరో 11 పాస్ పుస్తకాలు కొరకు సర్వే కొరకు దరఖాస్తులొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రభు కుమార్, ఆర్ ఐ జనార్ధన్ రావు, వీఆర్వో శ్రీనివాస రావు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌గా బండి

ప్రజాశక్తి - కంచికచర్ల : వైసిపి మండల కన్వీనర్‌గా బండి మల్లిఖార్జున రావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల ముఖ్యనేతల సమావేశంలో బండి మల్లిఖార్జున రావును ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకున్నారు. అనంతరం

ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ బండి నియామకాన్ని ప్రకటించారు. గత సార్వత్రిక ఎన్నికల సమయం నుండి మండల పార్టీ కన్వీనర్ పదవి ఖాళీ ఉంది. మండలంలోని మోగులూరు గ్రామానికి చెందిన బండి మల్లిఖార్జునరావు 2001 నుండి రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. కాంగ్రెస్, తర్వాత వైసిపిలో కీలకమైన పదవుల్లో ఉన్నారు. మోగులూరు సర్పంచ్, ఉప సర్పంచ్, 3 సార్లు ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కంచికచర్ల మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఏఎంసి మాజీ ఛైర్మన్ కాలవ పెదబాబు కంచికచర్ల ఉప సర్పంచ్ వేమా సురేష్, వైసిపి నాయకులు మల్లిఖార్జునరావును అభినందించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గుండబోయినపాలెంకు చెందిన పోతుమర్తి శ్రీహరి, అరమాస మౌనిక, జంగాల గురు ప్రసాద్, మాలవత్ బాలాజీకి సిఎం సహాయ నిధి చెక్కులు ఎంఎల్ఎ రాజగోపాల్ తాతయ్య ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. అనుమంచిపల్లికి చెందిన గూటి శివ నాగమణి, చిలకల్లుకు చెందిన దొంగల శ్రీనివాసరావు, షేక్ కరీంబీ, దేవిరెడ్డి గోవిందరెడ్డి, అన్నవరానికి చెందిన గుడాటి కృష్ణ, బండిపాలెం గ్రామనికి చెందిన అల్లూరి రాణి, అగ్రహారం గ్రామానికి చెందిన కోలా గౌరీ దీక్షిత, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన సయ్యద్ సమీనా, గండ్రాయి బూదవాడ, బలుసుపాడుకు తిరుమలగిరి జగ్గయ్యపేటకు చెందిన వారికి పంపిణీ చేశారు.వీరంతా హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని సిఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్నవారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొరారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తదితరులున్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులు

మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతిన్ అన్నారు. శుక్రవారం మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మతీన్ మాట్లాడుతూ పంజాబ్లోని ఒక కు గ్రామంలో జన్మించిన మన్మోహన్ దేశ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి అనంతరం భారతదేశానికి ఆర్థిక రంగ శాస్త్రజ్ఞునిగా అనేక సేవలు చేశారన్నారు. మట్టా దత్తుడు, నల్లబోలు శామ్యూల్, పేరిశెట్టి నాగరాజు, సయ్యద్ నూరుద్దీన్, సయ్యద్ రహమతుల్లా,మహమ్మద్ అయుబ్ ,మహమ్మద్ అబ్దుల్ రజ్జాక్ తదితరులు పాల్గొని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరంలోటని, కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీగల నాయకుడను కోల్పోయిందని సీనియర్ నాయకులుమీర్ రిజ్వాన్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి భాస్కర రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగ్గవరపు బాబురావు, మాజీ సర్పంచ్ వేములమడ నాగేశ్వరరావు, నాయకులు పరిసే వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** బాపులపాడు మండలం,రేమల్లె జెడ్పి స్కూలులో శుక్రవారం దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ నిర్వహించారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పదవికి వన్నె తెచ్చారని, ఎన్నో ఆర్థిక సంస్కరణలకు పునాది వేశారని, ఆయన నిజాయితీ గల రాజనీతిజ్ఞుడు అని స్కూల్ రేమల్లె ప్రధానోపాధ్యాయులు ఎన్ లూథర్ పాల్ కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు, ఎన్.సువర్చలాదేవి, కె.వి.కుమారి, టి.శ్రీ లక్ష్మి, డి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అందే శ్రీరామ్ మూర్తి సంతాపం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గొప్ప సీనియర్ నాయకుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మతి దేశానికి తమ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ మతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మన్మోహన్ సింగ్ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఒక దార్శనిక ఆర్థికవేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. తెలుగు భాషకు ప్రాచీన హెూదా కల్పించడంలో వారి కృషి మరువలేనిది అన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** మన్మోహన్ సింగ్ మృతి పట్ల పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిసెల సుబ్రహ్మణ్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి, దేశ ప్రజలకి తీరని లోటు అన్నారు. ఆర్.బి.ఐ గవర్నర్ గా,కేంద్ర ఆర్థిక మంత్రిగా ఆయన తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, అనేక ఆర్థిక సంస్కరణలు దేశ పురోభివద్ధికి ఎంతగానో దోహదం చేశాయని కొనియాడారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు, సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మృతికి చిహ్నంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మన్మోహన్ సింగ్ మృతికి మోపిదేవి సెంటర్లో నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కోసూరు రామాం జనేయులు, గురుపర్తి నాగేశ్వరావు, ఉప్పల వెంకటేశ్వరరావు, డేవిడ్ రాజు, రాఘవులు, కోటేసు తదితరులు పాల్గొన్నారు

దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయింది

ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎంపీ బాలశౌరి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దేశ రాజకీయాల్లో విద్యావేత్త , గుణ సంపన్నుడు, నిజాయితీ పరుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, బందరు ఎంపి వల్లభ నేని బాల శౌరిలు అన్నారు. దేశంలో 35 కోట్ల చిన్న, సన్న కారు రైతులకు 72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ఆయన హయం లోనే గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకొందన్నారు. తన ఆర్థిక సంస్కరణలతో భారత దేశాన్ని ప్రగతి బాట పట్టించిన ఘనుడన్నారు.ఎంపి బాలశౌరి మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఉండి, ఆయన తీసుకున్న సంస్కరణలు, ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయన్నారు. 33 యేళ్ళ పాటు సుధీర్ఘంగా రాజ్య సభ సభ్యులుగా ఉన్నారని వారి కుటుంబానికి ప్రగాఢ సంతపాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.

తుమ్మేపల్లి సూర్యంకు నివాళి

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో తుమ్మేపల్లి సూర్యం 38వ వర్ధంతి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్యం స్తూపంపై పూలు పెట్టి పలువురు నివాళులర్పించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు రామకృష్ణ.. సూర్యం చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ జుజ్జూరు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఆయన కషి చేశారని చాలామందిని కమ్యూనిస్టులుగా తయారుచేసి తనకున్న వ్యవసాయ భూములను పేదలకు పంపిణీ చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు అమర మోహన్ రావు దూపుకుంట శ్రీనివాసరావు, బొంతల పుల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నిరంతరం ఆదాయం

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి ఒక్క రైతులు వారి పెరటి తోటలో కూరగాయలు ఆకు కూరలు పెంచుకుని వాటిని తినడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని ఎనీ టైం మినీ మోడల్ అధినేత రవీంద్ర అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో గల డంపింగ్ యార్డ్‌లో ఒక 20 సెంట్లలో 25 రకాల విత్తనాలతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, దుంప జాతి, తీగజాతి అన్నింటిని బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఘనజీవామృతం వేయనున్నట్లు తెలిపారు. ఈ అన్నింటితో కలిపి విత్తనాలు నాటడం జరిగిందన్నారు. ఈ పంటలు 15 రోజుల నుంచి నిత్యం 365 రోజులు పంట మార్చి పంట వస్తూనే ఉంటాయన్నారు. మన భూమిని సారవంతం భూమిగా తయారు అవుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతపురం జిల్లా నుంచి ఎఎమ్ఎమ్‌టి రవీంద్ర సమక్షంలో జరిగింది. జగ్గయ్యపేట మాస్టర్ ట్రైనర్ వన్నూరప్ప దగ్గర ఉండి పర్యవేక్షించారు. లోకల్‌లో పనిచేసే ఐసిఆర్‌పి డిఎమ్ఎమ్‌టి రాణి హాజరయ్యారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - వత్సవాయి : అధికారులు మండల అభివద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మార్కపూర్ గాంధీ అన్నారు.పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ జిల్లాస్థాయిలో ముందంజలో ఉండే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. పెనుగం చిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి మార్కపుడి గాంధీ అధ్యక్షతన జరిగింది. మండలంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

సుధాకర్ మహితా హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుధాకర్ మహిత ఇంగ్లీషు మీడియం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెజిపివి డైరెక్టర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలి అన్నారు. విద్యార్థులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా చదువుకున్న విద్యాసంస్థలను, విద్య నేర్పిన గురువును, తల్లి దండ్రులను మరువ కూడదని తెలిపారు. స్కూల్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలపై శిక్షణ ఇచ్చి ఉన్నతులుగా తీర్చి దిద్దుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి, దీన్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న దృశ్యం

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని పాఠశాలలో వంట ఏజెన్సీలను సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి హెచ్.సుప్రజ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీని కలిసి పిల్లలకు ఆహారం ఎలా పెడుతున్నారో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి హెచ్.సుప్రజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రభుత్వం అక్షయపాత్రకు కేటాయించాలని చూస్తుందని అలా కేటాయిస్తే ఉద్యమం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులకు పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం పెట్టాలని మధ్యాహ్నం భోజనం పథకాన్ని పెట్టారని కానీ నేడు అక్షయపాత్రకు ఇవ్వాలన్నా ఆలోచనను ప్రభుత్వాలు విరమించుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని చేపడతామని సుప్రజ హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం మహిళా సంఘం మండల కార్యదర్శి కరేడ్ల ధనలక్ష్మి మిడ్ డే మీల్స్ వర్కర్స్ రమాదేవి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న సుప్రజ, తదితరులు

సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఇబ్రహీం పట్నం : భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. పథకం అమల్లో జిల్లాను నెం.1లో నిలిపి ఆదర్శంగా నిలవాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పిఎం సూర్యఘర్ పథకంతో లబ్ధి పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బి ఇంజనీర్ ఎఆర్‌ఎస్‌పి ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రధాని, ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని, ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు.ఈ పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్న వారెవరైనా www.pmsuryaghar. gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చ న్నారు. రూ.2 లక్షల విలువైన 3 కెడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ.20 వేలు లబ్దిదారు వాటా పోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం తనిఖీ

గుంటుపల్లి గ్రామంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ చేశారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని తనీఖీ చేశారు. తడి పొడి చెత్తల రకాలను, వాటిని వేరు చేసి పునర్వినియోగించడం గూర్చి క్లాప్ మిత్రులతో చర్చించారు. సచివాలయ సిబ్బందికి, క్లాప్ మిత్రులకు పలు సూచనలు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శర్మ, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

29న శారద కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని శారద కళాశాల స్థాపించి 50 సంవత్స రాలు పూర్తయిన సందర్భం గా గోల్డెన్ జూబ్లీ మహో త్సవాల సందర్భంగా ఈనెల 29వ తేదీన 'పూర్వ విద్యార్థుల' సమావేశం నిర్వహించనున్నట్లు శాదర ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యా సంస్థల కార్యదర్శి సి.ఎ. కుందా రామనారాయణ తెలిపారు. గాంధీనగర్‌లోని కళాశాల ప్రాంగణంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన శారద కళాశాల గత 50 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిందని తెలిపారు. విజయవాడ నగరంలోనే ప్రముఖ వ్యాపారవేత్త ఆర్.డి.షా., ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, విద్యావేత్త కుందా సీతారామశాస్త్రి, ప్రముఖ ఆడిటర్ శిష్టు భరత శాస్త్రి పలువురు ప్రముఖులతో 1974లో ' శారద ఎడ్యుకేషనల్ సొసైటీ విజయవాడ' ప్రారంభమైందన్నారు. ఎడ్యుకేషనల్‌సొసైటీ ఆధ్వర్యంలోనే 1981లో శారద డిగ్రీ కళాశాలను ప్రారంభించామని, అప్పట్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలగా ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలగా కొనసాగుతుందని తెలిపారు. 2009 నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులను ప్రారంభించామన్నారు.

గోల్డెన్ జూబ్లీ వేడుకలు: శాదర ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రస్తుతం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శారద కళాశాల సిద్ధమైందన్నారు. శారద కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ప్రస్తుత అధ్యక్షులు ఆర్.డి.షా, కళాశాల కార్యదర్శి , ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ ఛాప్టర్ ఫాస్ట్ చైర్మన్ సి.ఎ.కుందా రామనారాయణ ఆధ్వర్యంలో గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

అంబేద్కర్ న్యాయ శిల్పం ప్రాంగణంలో
డ్వాక్రా బజారు ఎత్తివేయాలని నిరసన

విజయవాడ : పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో ఉన్న అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌ను ఎత్తివేయాలని అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ నిరసనలో దేవి ప్రసాద్ మాట్లాడారు. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయాలని నిరసన తెలిపారు. ఈ నిరసనలో జెఎసి వైస్ చైర్మన్ గుర్రం రామారావు, పరసా సురేష్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్, బొనిగల ప్రదీన్ తదుతరి జేఏసీ నాయకులు కార్యకర్తలు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

లైసెన్సు లేకుంటే వాహనాలు సీజ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : లైసెన్సు లేకుండా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్‌ఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణంలోని వాహనాలను ట్రాఫిక్ ఎస్‌ఐ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, సరైన పత్రాలు లేని హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించామని, పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే కట్టేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఆక్వాటిక్స్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 35వ సౌత్‌జోన్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎమేచర్ ఆక్వాటిక్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలకు 6 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. తొలుత ఆయా రాష్ట్రాల క్రీడాజట్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించిన అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడారు. ఏపీలో స్విమ్మింగ్‌కు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ఈ పోటీలకు 6 రాష్ట్రాల నుంచి 450 మందికిపైగా స్విమ్మర్లు పాల్గొనడం సంతోషదాయమన్నారు. ఆక్వాటిక్స్ క్రీడలో ఏపీ నుంచి క్రీడాకారులు మరింత ఉన్నతంగా రాణించాలన్నారు.

స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

స్విమ్మర్లకు చెక్కులు అందజేత

అనంతరం 2024 ఆగష్టులో భువనేశ్వర్‌లో జరిగిన 50వ జూనియర్స్ నేషనల్ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులకు, కర్ణాటక రాష్ట్రం మంగళూరులో సెప్టెంబర్‌లో జరిగిన 77వ సీనియర్ నేషనల్ అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతుల మీదుగా ప్రోత్సాహకాలను అందజేశారు.

వాలీబాల్ జట్ల ఎంపిక ప్రక్రియ

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ సీనియర్ వాలీబాల్ టీమ్‌ల ఎంపిక ప్రక్రియను శాప్ ఛైర్మన్ రవినాయుడు శుక్రవారం పర్యవేక్షించారు. సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ టీమ్‌లకు ఉత్తమ ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపికచేయనున్నారు. ఈ సందర్భంగా సెలక్షన్స్‌కు హాజరైన క్రీడాకారులను రవినాయుడు అభినందించారు. ఏపీ టీమ్‌లకు సెలక్ట్ అయిన క్రీడాకారులు రాజస్థాన్‌లోని జైపూర్‌లో 2025 జనవరి 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ జరిగే సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నారు.

సాఫ్ట్‌బాల్ విజేతలకు అభినందనలు

జమ్మూలో ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న ఏపీ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు , ఆమదాలవలస ఎమ్మెల్యే శకూనా రవికుమార్‌తో కలిసి అభినందించారు. విజయవాడలోని హోటల్ స్వర్ణ ప్యాలెస్‌లో వారిరువురూ క్రీడాకారులను అభినందించారు.

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి విస్సన్నపేట : జనవరి 3 చలో తిరువూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్‌సిహెచ్.సుప్రజ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. సుప్రజ మాట్లాడుతూ జనవరి 3 4 5 తేదీల్లో తిరువూరులో జరగబోవు సిపిఎం ఎన్టీఆర్ జిల్లా 25 వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూడో తారీకు ప్రదర్శన బహిరంగ సభ ఉంటాయన్నారు. సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జమలయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం : జనవరి 3,4,5 తేదీల్లో తిరువూరులో జరగనున్న సిపిఎం ఎన్టీఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ కోరారు. మండల పార్టీ కార్యదర్శి మద్దిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గువ్వల సీతారామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కోస్టల్ బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. తమ బ్యాంకు రానున్న కాలంలో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మారనుందని ఈ సందర్భంగా కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ ఎండి, సిఇఒ బి.వేణుగోపాల రెడ్డి తెలిపారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలు బందర్ రోడ్డులోని మురళి ఫార్చ్యూన్ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 25వ సంవత్సరాల కాలంలో బ్యాంకింగ్ అందించిన సేవలపై సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఎండి, సిఇఒ బి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో బ్యాంకును ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 5 జిల్లాల్లో తమకు 50 బ్రాంచీలు ఉన్నాయని, 45 ఏటీఎం సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో 120 శాఖలను విస్తరించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. అనంతరం బ్యాంక్ చైర్మన్ కె.వెంకట రామన్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా బ్యాంకింగ్ సేవలలో కూడా నూతన సాంకేతిక ఆవిష్కరణలు తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లు ఎ ఎన్ అప్పయ్య, తిమ్మిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : కోస్టల్ బ్యాంక్ 25వ వార్షికోత్సవాన్ని జగ్గయ్యపేట పట్టణ బ్రాంచ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోస్టల్ బ్యాంకు రజతోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ బ్రాంచ్‌లో విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెడికల్ అండ్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బ్యాంక్ కస్టమర్లు పాల్గొన్నారు. అనంతరం జగ్గయ్యపేట కోస్టల్ బ్యాంక్ మేనేజర్ కే బ్రహ్మ రావు మాట్లాడుతూ కోస్టల్ బ్యాంక్ క్రమశిక్షణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలతో అంకితమైన, నిజాయితీగల, విశ్వసనీయమైన బ్యాంకింగ్ కోస్టల్ బ్యాంక్ జగ్గయ్యపేట పట్టణ కస్టమర్ లకు నిత్యం అందుబాటులో ఉండి ప్రయోజనకరమైన పాలసీలు అందిస్తూ ప్రజలకు చేరువగా ఉండి సేవలందిస్తున్నరని అన్నారు.

విజయవాడలో నిర్వహిస్తున్న కోస్టల్ బ్యాంకు సిల్వర్ జూబిలీ వేడుకలు

జగ్గయ్యపేటలో జూబిలీ వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

డ్రగ్స్, సైబర్ క్రైమ్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : టెక్నాలజీ, పోలీస్ రెండు కూడా అనుసంధానించబడి ఉంటాయని టెక్నాలజీని ఎంత ఉపయోగిస్తే ప్రజలకు అంత సేవ చేయవచ్చని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు అన్నారు. స్థానిక లక్కీ రెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైలవరం డివిజన్ ఏసిపి వై ప్రసాద్ రావు ఆధ్వర్యంలో శు క్రవారం సైబర్ క్రైమ్, డ్రగ్స్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుని ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తే మంచి అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై పోలీస్ శాఖ నిఘా ఉంటుందని ఈగల్ అనే సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ మనీషా రెడ్డి, టాస్క్ ఫోర్స్ డిసిపి శ్రీనివాసరావు, మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్, ఎల్బీఆర్ సీఈ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్ బి ఆర్ సి కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు,మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : చీమలపాడు ఎలిమెంటరీ మెయిన్ పాఠశాలలోని చిన్నారులకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణవేణి చేతుల మీదగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పానెం ఆనందరావు మాట్లాడుతూ క్రిస్టమస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని శ్రీదేవి, ఆయా వేల్పుల మేరీ చిన్నారులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు లకిరెడ్డి హనిమిరెడ్డి విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు సంధ్యారాణి, సంతోష్ కుమార్ దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుండి సెంట్రల్ యూనివర్సిటీ, తమిళనాడులో జరుగుతున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల ఖో ఖో పోటీల్లో పాల్గొంటారన్నారు. డిసెంబర్ 29 నుంచి కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్‌లో నిర్వహించే మహిళల దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ ఖో ఖో పోటీలకు బిఎస్సి రెండో సంవత్సరం చదువుతున్న సంధ్యారాణి ఎంపిక అయిందని ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలిపారు. ప్రిన్సిపల్ ఇల్లా రవి, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

వేగంగా పశుగణన

ప్రజాశక్తి - గంపలగూడెం : నవంబర్ నుండి ప్రారంభమైన అఖిలభారత పశుగణన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పశుగణన (పశువులు మరియు జంతువులు) లెక్కలను అధికారులు తీస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గంపలగూడెంలో ఈ పశుకరణ సర్వే కొనసాగింది. స్థానిక పశు వైద్యులు డాక్టర్ సాయికృష్ణ, అభిలాష ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి ఈ సర్వే నిర్వహించారు. 2025 ఫిబ్రవరి నెలతో ఈ లెక్కలు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 21 వరకు ఈ పశుగణన కొనసాగుతుంది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.